



''రావ్!.... రేపు మనం అమరావతీ వెడుతు న్నాం!..... ఓకే!''

''దేనికి సార్!'' ప్రశ్నించాను, పెద రత్త య్యగారిని!

''చెబుతా... నువ్వయితే రెడిగావుం డు!'' అని పెదరత్తయ్యగారు ఫోన్ పెట్టేశారు! ''నేను తప్పకుండా అమ రావతి వెళ్ళాల్సిందే! ఆయనతో కల్సి కెమికల్ ఫ్యాక్టరీ పెట్టాలని ప్రయ త్నం. ఆయన, స్థానికంగా పలుకుబడి గల వ్యక్తి. అంతేగాక, బాగా ధన వంతుడు, రాజకీయంగా పలుకుబడీ వుంది. నేను విదేశాల్లో ఉద్యోగం చేసి, డబ్బు సంపాదించాను. చాలా ఏళ్ళ తర్వాత ఇండియా రావడం. ఇక్కడ పరిశ్రమ పెట్టాలంటే కావాల్సిన పర్మిట్లు, స్థలం ఎన్నిక, మిగతా కార్యక్ర మాలకు పెదరత్తయ్యగారు ఉపయో గపడతారని తెలుసు కున్నా.

అంతేగాకుండా, ఆయన పట్టిందల్లా బంగారం అవుతుందనడానికి, అనే కంగా దాఖలాలున్నాయి.

పెదరత్తయ్య సంతకం మాత్రమే పెట్టగలడు.

కానీ నోట్ల కట్ట పట్టుకుని, అది ఎంత మొత్తమో చెప్పగల సమర్థుడు. అంతేగాదు మనిషిని చూడగానే, ఆ మనిషి ఆంతర్యాన్ని గ్రహించగలడు!

మొదట్లో పొగాకు వ్యాపారం చేశాడు. దాంట్లో కలిసొచ్చింది. ఆ తర్వాత ఊళ్ళోనే బిస్కెట్ల ఫ్యాక్టరీ నష్టాలొచ్చి, మూసేస్తుంటే కొన్నాడు చౌకధరకు. ఇప్పుడది జవం జీవం పుంజుకుంది. హోటల్ వ్యాపారంలో ప్రవేశించాడు. అదీ మూడు పువ్వులూ, ఆరుకాయలుగా వుంది. వీటన్నిటిని బట్టి, పెదరత్తయ్య హస్తవాసి మంచిదని గ్రహించాను!

అందుకే, పెదరత్తయ్యను, భాగస్వామిగా ఎన్నుకుని మందుల పరిశ్రమ పెట్టాలని నిశ్చయించుకున్నా!

పెదరత్తయ్య, మొదట్లో నా ప్రతిపాదనకు అంగీకరించలేదు.

''ఇంకా పరిశ్రమలు అంటే శ్రమ! నేే చావలేను'' అన్నాడు.

''చూడు... చాలా సంపాదించా! పిల్లలు సెటిలయ్యారు. ఇంక నాకెందుకీ లంపటం! వద్దు! నన్ను ఒదిలెయ్!'' అన్నాడు.

నేను పట్టు విడవలేదు.

ఎందుకంటే,

పెదరత్తయ్యలో ప్రత్యేకత వుంది. పెట్టుబడి, పరిశ్రమ స్థాపించడం, ఎవరైనా డబ్బుండి, విషయ పరిజ్ఞానం వుంటే చెయ్యవచ్చు. పెదరత్తయ్యకు వ్యాపారం తెలుసు. ప్రజలు వస్తువు కొనాలంటే ఏం చెయ్యాలో తెల్సు.

బిస్కెట్లు అమ్మకంలో అలాగే విజయం సాధించాడు.

దేశంలో ప్రముఖమైన బిస్కెట్ కంపనీల్లాగా, తన బిస్కెట్ పొట్లంపైన గల కాగితాన్ని రూపొందించాడు. బాగా పరిశీలించి చూస్తే తప్ప తేడా తెలియదు. పేరు కూడా అలాంటిదే పెట్టాడు. బస్టాండుల్లో, రైళ్ళల్లో సినిమా హాళ్ళ దగ్గర, కుర్రాళ్ళను పెట్టి అమ్మకాలు మొదలెట్టాడు. ధర ప్రముఖమైన బిస్కెట్ ధరకంటే చాలా తక్కువ పెట్టాడు. అంతే! అమ్మకాలు పుంజుకున్నాయి.

అలాగే హోటల్ వ్యాపారంలో కూడా రిక్షావాళ్ళకు, ఆటో టాక్సీల వాళ్ళకూ, కిళ్ళీకొట్లవాళ్ళకూ, రూపాయికి పది పైసల చొప్పున వాటాలిచ్చి, ఆ వూరికి ఎవరు కొత్తవాళ్ళొచ్చినా, 'ఏమయ్యా! మంచి హోటలుకు తీసుకుపో!' అనడం ఆలస్యం, వాళ్ళు ఫలానా హోటల్‌కి వెళ్ళండి! రాండి తీసుకుపోతాం! అనే వాళ్ళు. హోటల్లో ఒకసారి వుండి వెళ్ళినవాళ్ళకు వెళ్ళేప్పుడు కూపన్ ఇచ్చేవాడు. మళ్ళీ ఆ వూరొచ్చి అదే హోటల్లో బసచేస్తే అద్దె రాయితీ ఇచ్చేవాడు.

ఇలా పెదరత్తయ్యకు వ్యాపారం ఎలా చెయ్యాలో తెలుసు. జనాన్ని ఎలా మచ్చిక చేసుకోవాలో తెలుసు.

అందుకే పెదరత్తయ్యను వదల్లేదు.

చివరకు ఆయన మెత్తబడ్డాడు. నాతో కల్సి వ్యాపారంలో దిగేందుకు అంగీకరంచాడు.

అదిగో ఆ ప్రయత్నంలో భాగమే ఇప్పుడు అమరావతి ప్రయాణం! కనుక కాదనకుండా, పెదరత్తయ్యగారి వెంట అమరావతి వెళ్ళాల్సి రావడం.

అమరావతిలోనే చిన్నప్పుడు ఓ సంవత్సర కాలం వున్నా. అప్పుడు ఫస్ట్‌ఫారం అక్కడ చదివా!

గా చెబుతాడు. అదీగాక మనం ఓ మనిషికి జీతం ఇచ్చి పోషిస్తున్నాం అన్నది గూడా ముఖ్యం!''ఇలా పెదరత్తయ్య ప్రతివిషయాన్ని ఆలోచించి మరీ చేస్తాడు. విశదంగా చేసేపని చెబుతాడు.

అమరావతి వెళ్ళే దారిలో చెప్పాడు.

''అక్కడ శ్రీనివాసరావుగారని, ఒకాయిన ఉన్నాడు. ఆయనకు, దేవీపూజ వగైరాలు వచ్చు. సిద్ధులూ, మహిమలు ఉన్నాయని అంటారు. తాయెత్తులు కడతాడు. భస్మం ఇస్తాడు. తీర్థం ఇస్తాడు. ఆయన ఆశీర్వచనం కోసం మనం వెడతుంట! ఆయన మన వ్యాపారం వివరాలు విని ఓ.కే అన్నాడనుకో! శభాష్ ఇక మనకు తిరుగు లేదు!''

నాకనుమానం వచ్చింది ''కర్మకాలి ఆ శ్రీనివాసరావు 'నో' అంటే?''

''నో అంటే, నేనూ నోనే! నువ్వు నా ఇంటిముందు నిరాహారదీక్ష పూనినా నేను నీ వ్యాపారంలోకి అడుగు పెట్టను!''

## నమ్మకానికీ డబ్బుకీ మధ్యన అతను... అవతల ఓ శ్రీనివాసరావూ..

అమరావతి అంటే అమర లింగేశ్వరస్వామి ఆలయం, ప్రక్కనే పారే కృష్ణానది, సంవత్సరానికోసారి జరిగే శివరాత్రి ఉత్సవాలు, ఇవి గుర్తొచ్చాయి నాకు!

కారులో వే వెనక కూర్చున్నా. ఆయన ముందు డ్రైవరు పక్క కూర్చున్నాడు.

ఇక్కడో విషయం చెప్పాలి. పెదరత్తయ్య కారు నడపడు. కారుగల ఆసామి నడిపినా అంగీకరించడు.

ఎందుకయ్యా అంటే,

''చూడురావ్! మనం లక్ష ఆలోచిస్తుంటాం, ఆ ఆలోచనలలో, బండివేగం చూసుకోం! దేనికో గుద్దేస్తాం! అంతే మన చావు కబురు చెప్పేందుకు మనిషి వుండడు!

పోతే, డ్రైవరు నడుపుతుంటే, మనం 'చిన్నగా' అని అదమాయించవచ్చు. పైగా డ్రైవరు ఉండటం హోదా! కారులో కూర్చుని, ఫలానా వాడున్నాడా చూపిరా! అని చెప్పవచ్చు. వాడు వెళ్ళి ఫలానా అయ్యగారొచ్చారు అని ముందు

పెదరత్తయ్య మొండివాడు! అదినాకు తెలుసు.

కానీ, మధ్యలో ఈ శ్రీనివాసరావెరూ?

మందుల పరిశ్రమలో నాకపారమైన అనుభవముంది ఈ రోజుకూడా. నాకు వేలమీద ఉద్యోగం దొరుకుతుంది ఇండియాలో. పైగా, పరిశ్రమకు కావల్సిన డబ్బు పెట్టుబడి పెట్టగలను. ఇన్ని వుండీ, కేవలం ఓ దారినపొయ్యే దానయ్య, లేదా, ఓ శ్రీనివాసరావు కాదంటే, నా పరిశ్రమలో పెదరత్తయ్య చేరడు అంటే కోపమొచ్చింది.

అంటే పెదరత్తయ్యకు నా అనుభవం మీదకన్నా ఓ మంత్రికుడో, తాంత్రికుడో చెప్పే గాలి మాటలమీద విలువెక్కువున్నదన్న మాట!

అందుకే, ఈ దేశంలో ఇంకా మూఢత్వం, అజ్ఞానం, దోపిడి వుంది!

అమరావతి వెళ్ళాం.

''ముందు కృష్ణలో స్నానం చేద్దాం పద!''

తారకరామారావు

అన్నాడు పెదరత్తయ్య.

లాకుల రేవులో కారాపాం.

"నువ్వు స్నానం చెయ్యవా?"

"చేసే వచ్చాను సార్!"

పెదరత్తయ్యగారు నవ్వారు

"రావ్! నేనూ స్నానం చేసేవచ్చా! కానీ మనం వెళ్ళేది ఓ మహాత్ముడు దగ్గరకు గదా! అందుకని మళ్ళీ స్నానం చేయాలి. లేకపోతే అనుకున్న పనులు కావయ్యా!

నాకిక కారు దిగక తప్పలేదు.

తుండు గుడ్డలు, పెదరత్తయ్య గారే ఇచ్చారు.

కృష్ణలో అంతగా నీళ్ళు లేవు. నాలుగైదు గూడు పడవలు ఆ ప్రక్కగా వున్నాయి. ఓ ప్రక్కన గుడ్డలు ఉతుకుతున్నారు. అది దిగువన గేదెల్ని కడుగుతున్నారు.


నడుములోతు నీళ్ళల్లో ఓ ముసలాయన సూర్య నారాయణ మూర్తికి అర్ఘ్యం ఇస్తున్నాడు.

నీళ్ళు పచ్చగా వున్నాయి. మంచుగడ్డ వంటికి తగిలినట్లుగా వున్నాయి నీళ్ళు.

వేరుశనగ తొక్కలు, పాసిపోయిన గుడ్డలూ, ప్లాస్టిక్ ముక్కలూ, పూలు, నీళ్ళల్లో తేలుతూ వస్తున్నాయి. నీళ్ళు చూస్తే భయమేసింది. ఇంత కలుషితమైన నీళ్ళల్లో స్నానం చేస్తే చర్మ రోగాలు తప్పక వస్తాయి. కానీ తప్పక నీళ్ళల్లో ఓసారి మునిగా!

"మూడు సార్లు మునిగెయ్! పుణ్యం పురుషార్థం" అని పెదరత్తయ్య బలవంతం చేశాడు.

ముక్కు మూసుకుని మూడుసార్లు మునిగేశా.




## పేషెంటనే వాడున్నాడాయని...

'నిజానికి మా బాబాయ్ ఓ పెద్ద డాక్టర్! తెలుసా?'

'అరె తెలీదే! ఎక్కడ ప్రాక్టీస్ చేస్తున్నాడు?'

'ఇప్పుడు ఆ డాక్టర్ గిరీ వదిలేశాడ్లే—'

'అరె! ఎందుకని?'

'ఒక్క పేషెంట్ కూడా దొరకటం లేదు. ఎంత ట్రై చేసినా!'


పెదరత్తయ్యగారు చెర్లోదిగి నెమరు వేసే గవిడి గేదెలాగా కృష్ణ నీళ్ళల్లో పడి దొర్లాడు ఈదుతూ. "హరోం హర హర' అని మునకలేశాడు.

సత్తు బొచ్చెలాగా, పెద్ద బట్టతల, బానంత కడుపు, ఛాతీ నిండా నల్లని, తెల్లని జుత్తు, ఓ చెవికి పైభాగాన బంగారపు పోగు కనుబొమ్మల మీద, అరిగిపోయిన బ్రష్‌లాగే వెంట్రుకలు... రత్తయ్యగారు మళ్ళీలో విచిత్రంగా కనుపించాడు నాకు!

గుడంతా నిశ్శబ్దంగా బిక్కు బిక్కుమంటూ వుంది. అక్కడ వున్న అర్చకుడు గూడా ఎందుకొచ్చిన కొలువురా అన్నట్లు వెల్సిపోయిన ఎర్ర పట్టుబట్ట కట్టుకుని పైన ఓ పాత అంగవస్త్రంతో వున్నాడు.

ఆయన వాలకం చూస్తే జాలేసింది. రెండు రూపాయలు వస్తాయంటే శఠగోపం, హారతి పళ్లెం వదిలేసి పరిగెత్తేవాడిలా వున్నాడు.

మమ్మల్ని చూసి లేని ఓపిక తెచ్చుకుని గర్భగుడిలోకి వచ్చాడు.




గుడిలోపల మార్పేమీ లేదు. నేను నలభయ్యేళ్ళ క్రితం చూసినట్లుగానే వుంది. కాకపోతే అప్పుడు ప్రమిదలు, పెట్రోమాక్సు లైట్లుండేవి. ఇప్పుడు గర్భగుడంతా ట్యూబులైట్లు పెట్టారు. అమ్మవారి గుడి కొత్తగా కట్టారు అంతే!

పూజారి తెలుగు, సంస్కృతం కాని భాషలో మంత్రాలు చదివాడు.

పెదరత్తయ్యగారు, అమర లింగేశ్వరస్వామికి సాష్టాంగ దండ ప్రమాణం చేశాడు భక్తితో.

ఆయనే నా ముఖానికి విభూతిరాసి, కుంకుమ బొట్టు పెట్టారు.

అమ్మవారికి అర్చన చేయించారు. పూజారికి యాభై రూపాయల నోటు దక్షిణగా ఇచ్చారు.

అది ఆయన భక్తికి నిదర్శనమో? లేక ఉదారతో నా కర్థం కాలేదు.

ఇద్దరం వెళ్ళి మండపంలో చతికిలపడ్డాం.

"చూడు రావ్! చేసేపని సిన్సియర్‌గా చెయ్యాలోయ్! లేదూ అస్సలు చెయ్యకూడదు!"

"నాకు ఈ దేవుళ్ళంటే నమ్మకం లేదు సార్!" అని నిర్భయంగా చెప్పా.

ఆయన క్షణం మాట్లాడలేదు.

"అంటే రావ్! కనపడని దేవుడంటేనే నమ్మకం లేదుగదా! మరి కళ్ళ ఎదురుగా కనపడే మనిషినెలా నమ్ముతావ్!"

ఆయన మాటలు నాకు అర్థంగాలేదు.

నేను వివరణ అడిగేంతలో ఆయనే చెప్పాడు.

"దేవుడు వున్నాడు అని ఓ రాయినో బొమ్మనో నమ్మావనుకో? నీకు నష్టం లేదు. ఆ దేవుడు నీ పనికి అడ్డం రాడు. భాగం అడగడు ఎందుకంటే రాయి గనుక.

కానీ మనిషి అలాగాదే, పక్కాడు బాగుపడితే, ఈర్ష్య పడతాడు. నిందలేస్తాడు. పిటీషన్లు పెడతాడు. భాగం అడుగుతాడు. ఇంకా ఎన్నో చేసి, నీకు సుఖం లేకుండా చేస్తాడు. ఇప్పుడు చెప్పు దేవుడిని నమ్మడం లాభమా, నష్టమా?"

"లాభమే"

శ్రీనివాస రావింటికి వెళ్ళాం! ఊరికి దూరంగా విసిరేసి నట్లు, కృష్ణ ఒడ్డున వేపచెట్ల మధ్య లో వుంది ఇల్లు. చుట్టూతా కర్రలతో దడికట్టి

వుంది. లోపల రకరకాల పూలమొక్కలు.

ఇల్లు పెంకుటిల్లు. గచ్చు గోడలకున్న సున్నం, బెచ్చిక ఊడిపోయి వుంది. ఇంటి పైకప్పు గూడా సరిగ్గా లేదు.

మేం వెళ్ళి పాతమెట్ల మీద చతికలబడ్డాం. వరండాలో అప్పటికే పదిమంది దాకా మనుషులున్నారు.

ఓ కుర్రాడికి లివరు వ్యాధి! పొట్టంతా ఉబ్బి, పచ్చగా నరాలు కనపడుతున్నాయి. మెడలో కాశీదారం! కళ్ళు ఉబ్బి, అలసట కనపడుతోంది.

ఇంకోకతనికి పోలియో, మరొకతనికి పక్షవాతం! వీళ్ళ వెంబడి రోగి తాలూకు జనం!

వీళ్ళంతా శ్రీనివాసరావు అనేబడే ఆయన కోసం వేచివున్నారు!

"వీళ్ళంతా ఇక్కడికెందుకొచ్చారు. డాక్టరు దగ్గరకు వెళ్ళక!"

పెదరత్తయ్య నవ్వాడు నన్ను చూసి.

"డాక్టరు దగ్గరకు వెడితే తగ్గుతాయని నమ్మకాల్లేవ్!

"ఈ రోగాలు ఈయన తగ్గిస్తాడా?"

"అనే నమ్మకంతోనే వచ్చారు!"

నాకు వాళ్ళను చూస్తే జాలేసింది. వాళ్ళతో పాటు, అక్కడ కూర్చోవాల్సి వచ్చినందుకు చిరాగ్గేసింది.

మిట్ట మధ్యాహ్నమవుతుండగా శ్రీనివాసరావు ప్రత్యక్షమయ్యాడు.

సన్నగా రివటలా వున్నాడు మనిషి. గడ్డం, మీసాలు తలమీద జుత్తు పెరిగిపోయి, జడలు కట్టాయి. మెడలో రుద్రాక్షమాల, కాకరెండు మూడు తాయెత్తులున్నాయి. రెండు చేతుల జబ్బలకు కూడా తాయెత్తులు, రంగు పూసల దండలు వున్నాయి.

కాషాయ రంగు కావి పంచ కట్టుకున్నాడు. మొహాన పెద్ద కుంకుమ బొట్టు, దానిమీద అతికించిన అక్షతలు.

నిశితంగా చూసే కళ్ళు. చెవులకు రాగి పోగులు. మనిషి విచిత్రంగా వున్నాడు.

వస్తూనే ఏదో మంత్రాలు జపించకుంటూ వచ్చాడు. చేతిలోని కమండంలోని నీళ్ళు తులసి కోటలో పోసి, దాని చుట్టూ కమండలంలోని నీళ్ళు తులసి కోటలో పోసి దాని చుట్టూ ప్రదక్షిణం చేశాడు. ఆ తర్వాత తులసి ఆకులు ఆ నీళ్ళలో వేసుకున్నాడు. తలా ఇంత, తులసి కోటలోని మట్టి తీసి ఇచ్చాడు. అందరూ భగ



## ఈగలు ముసిరిన శుభవేళా...

ఒక మగ ఈగ ఆడ ఈగ కలిపి 'ఈగలు ముసిరిన శుభవేళ' అనే తెలుగు సినిమా చూడాలని బయల్దేరాయ్. మెయిన్ రోడ్ మీద కొచ్చాక మగ ఈగ ఆడ ఈగనడిగింది.

'ఏమోయ్ నడవగలవా లేపోతే ఏదయినా కుక్క మీదెక్కి వెళ్దామంటావా?'

వంతుని ప్రసాదంలా స్వీకరించి, కొంచెం గొంతులో వేసుకుని, మిగతాది నుదురున పెట్టుకున్నారు.

నేను మట్టి తీసుకున్నా! మట్టి తినడం, నుదుటను పెట్టుకోవడం అనాగరికం అనిపించింది.!

పెదరత్తయ్యగారు, వన్నోకంట కనిపెతూనే వున్నారు. కానీ ఏమీ అనలేదు.

శ్రీనివాసరావు, ఇంట్లోకెళ్ళాడు. ఆ తర్వాత గంట చప్పుడు, పెద్దగా, మంత్రాలు వినపడ్డాయి చాలాసేపు.

ఇంతసేపూ అందరూ భక్తితో నిలబడే వున్నారు. నాకు కాళ్ళు లాగుతున్నాయి. నోరు ఎండిపోతున్నది. సిగరెట్ తాగాలని ప్రాణం పీకుతున్నది. కడుపులో ఆకలి!

ఛ! ఫ్యాక్టరీ వద్దు! వెళ్ళి పోదాం అనిపించింది. కానీ నిండా మునిగేక చలంటే ఏం లాభం? రోకలి పోటుకు వెరిస్తే ఎలా?

దాదాపు ప్రొద్దు ఓ ప్రక్కకు వాలుతుండగా ఈ తతంగం పూర్తయింది.

అందరితోపాటు లోపలకు వెళ్లాను!

లోపలంతా ధూపం! పొగ! ఓ ప్రక్కంతా దేవుళ్ళ నానాజాతి సమితి! ప్రమిదల్లో వెలిగే దీపాల వెలుతుర్లో శ్రీనివాసరావు విచిత్రమైన చైనా మాంత్రికుడిలా గోచరమయ్యాడు.

తీర్థం, ప్రసాదం తీసుకోక తప్పలేదు!

పెదరత్తయ్యగారు, శ్రీనివాసరావు కాళ్ళకు మొక్కాడు! మిగతా జనమంతా సాష్టాంగపడ్డారు.

నేను మాత్రం చోద్యం చూస్తు నిలబడ్డా.

శ్రీనివాసరావు నావేపు నవ్వుతూ చూశాడు. ఆ నవ్వు, ఆ కళ్ళు చూశాక నాకనుమానం వచ్చింది ఇతను.....

అక్కడే వచ్చిన వాళ్ళందరికీ, అరిటాకుల్లో అన్నం వడ్డించారు.

క్రిందనే కూర్చున్నా అందరితోపాటు.

అన్నం, ఏదో పిండితో చేసిన కూర, చారు, నీళ్ళ మజ్జిగ! ఇదే అన్నం. అది స్వామివారి ప్రసాదంట! తినక తప్పలేదు.


"పెదరత్తయ్యగారూ! మనం వచ్చిన పనో?"


"ఆనక దీపాలు పెట్టేవేళ. అప్పటిదాక ఆయన మాట్లాడరు!"

నాకు ప్రాణం చాటొచ్చింది.

పెదరత్తయ్యగారు వరండాలో బల్లమీద పడి నిద్దరోయ్యారు.

నేను బయట కారులోకెళ్ళి కూర్చున్నా సిగరెట్ కాలుస్తూ సాయంత్రం ఎప్పుడవుతుందాని ఎదురు చూస్తూ!





### జోకు

స్కూలు పిల్ల తన తల్లిమీద చెడ్డ చిరాగ్గా ఉంది. వస్తువులన్నీ విసిరి పడేసింది. అన్నీ నేలమీద పడి ఉండటం చూసిన తల్లి అడిగింది. " ఇవన్నీ నేలమీదకెలా వొచ్చేయే?''

''భూమ్యాకర్షణశక్తివల్ల''. అంది పిల్ల.

అప్పుడు లీలగా శ్రీనివాసరావు గుర్తొచ్చాడు.

శీనుగా, అని పిల్చే వాళ్ళం! వాళ్ళనాయిన బస్సు కండక్టరు. నిక్కరు, ఖాకీ చొక్కా, పిలక, నోట్లో బీడీ, 'బస్సు పంతులూ' అని పిల్చేవారు! అస్సలు పేరేమిటో!

క్లాసులో శీను, రోజూ బెంచెక్కేవాడు. పాఠం ఒప్పచెప్పక, హోంవర్క్ చేయక అల్లరి చేసేవాడు.

బడి శలవ రోజు తండ్రితో బస్సులో ఉండేవాడు. అతగాడికి చదువొచ్చే లక్షణాలేం లేవు!

అతనేనా ఈ శ్రీనివాసరావు!

ఏమో నలభై ఏళ్ళ క్రితం చూసిన ఆనవాలు

''ఏమోయ్! ఈ శ్రీనివాసరావు సంగతేమన్న తెలుసా నీకు!'' అని డ్రైవర్నడిగా!

''ఆయి! తెలియకేమండి. తెలుసండి! మా ఆడోళ్ళకు కడుపులో నొప్పండి!

ఆపరేషన్ చేయించామండి! చేయించామండి! తగ్గ లేదండి! అప్పడేమో, అయ్యగారి మాట ప్రకారం ఇక్కడకు తీసుకొచ్చానండి!''

''మరి తగ్గిందా?''

''మరి ఆ తర్వతండి! నొప్పి అని అనడం లేదండి!''

ఇది నమ్మలా! వద్దా? నాకంతా అయోమయంగా వుంది.

నాకు ఓపిక నశించింది. నాకు నాపని ముఖ్యం.

అందుకని సరాసరి ఇంట్లో కెళ్ళా ధైర్యంగా.

శ్రీనివాసరావు కూర్చొని ఏదో మందో, బూడిదో పొట్లాలు కడుతున్నాడు.

నన్ను చూసి 'కూర్చో' అన్నాడు

కూర్చున్నా నేలమీద.

''నువ్వు బస్సు పంతులు కొడుకువి గదూ'' అని ప్రశ్నించా సూటిగా!

శ్రీనివాసరావు నవ్వాడు.

''సమాధానం కావాలి!'' గొంతు పెంచే అడిగాను

''అవునంటే, నీకు ఆనందం! కాదంటే నీకు నిరాశ! నా దగ్గరికొచ్చిన వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేయడం నాకిష్టం లేదు'' అన్నాడు శ్రీనివాసరావు

''నీకు మహిమలున్నాయా?''

''వున్నాయని జనం నమ్మకం!''

నాకేం మాట్లాడాలో తోచలేదు! తప్పించుకుంటున్నాడని గ్రహించా! అయినా నాకతని గురించిన విశేషాలు అనవసరం! పని ముఖ్యం

పదివేలు తీసి అతని ముందు పెట్టా. పెదరత్తయ్య నేను వచ్చిన పని చెప్పి ''ఆయనతో చెప్పు. కెమికల్ ఫ్యాక్టరీ పెడితే మంచిదని! పనైతే ఇంకో పది వేలిస్తా!''

శ్రీనివాసరావు నవ్వి ''నేను చెబితే ఆయన వింటాడని నమ్మకముందా?'' అనడిగాడు.

''వుంది'' అని చెప్పి వచ్చేశాను

ప్రొద్దు గూకే ముందుగా ఒకొక్కరికే శ్రీనివాసరావు లోపలికు పిలిచాడు. లోపల మందేచ్చాడో, తీర్థం ఇచ్చాడో తెలియదు. లోపలకు వెళ్ళి వాళ్ళంతా సంతోషంగా బయటకు వచ్చారు. పెదరత్తయ్య కూడా నవ్వుతూ వచ్చాడు.

ఆ నవ్వు చూశే అనుకున్నా పని అయిందని, పదివేలు పనిచేశాయని!

ఇద్దరం, తిరుగు ప్రయాణంలో అంతగా మాట్లాడుకోలేదు. పగలంతా అలసి పోయినందువల్ల నేనూ మాట్లాడలేదు! పెదరత్తయ్యగారు చిన్నగా కారులోనే కునుకు తీశారు!

పెదరత్తయ్యగారు ''రావ్! ఓ విషయం చెప్పడం మరిచా! శ్రీనివాసరావు గారికి పదివేలిచ్చావుటగా! ఇదిగో ఆయన నాకిచ్చేశారు!'' అని డబ్బిచ్చారు!

నేను షాక్ తిన్నా!

''చూడు రావ్! ప్రతి మనిషికీ కొన్ని నమ్మకాలుంటాయి. నాకు శ్రీనవాసరావుమీద నమ్మకముంది. నీకు నా మీద వుంది. అలావుండటం మంచిదే. ఎందుకంటే మనిషి బ్రతికేది నమ్మకం మీదే!

కానీ డబ్బుందే, దాన్ని నమ్మకు. అది కొనలేని వస్తువులు కూడా ప్రపంచంలో వున్నాయి. శ్రీనివాసరావు డబ్బుకు లొంగే మనిషైతే ఎప్పుడో నాలాంటి వాళ్ళు కొనేశేవాళ్ళు! ఆయనకున్న వ్యక్తిత్వాన్ని డబ్బుతో కొనగలనన్న భ్రమలో వుండకు! ఆ భ్రమ నిన్ను వంచిస్తుంది!''

పెదరత్తయ్య వెళ్ళి పోయాడు.

నా అంచనా ఎక్కడ తప్పయిందో ఆలోచిస్తూ వుండిపోయా.

